


# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 7 సంచిక 178

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

ఆదివారం | 4 మే | 2025 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

మే 20న దేశవ్యాప్తం సార్వత్రిక సమ్మెలో కార్మికులంతా కదం తొక్కాలి

కార్మిక మాస మహోత్సవాల్లో వినయ్ భాస్కర్ పిలుపు

కార్మికులకు 8 గంటల పనిదినాన్ని హక్కుగా సాధించుకున్న చారిత్రక పండగ మేడే



# నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసి తీరాల్సిందే

ఆ పోరాటానికి పారిస్ లో ఒప్పందం కుదిరి ఉండచ్చు.. కానీ మేడే అనగానే మనకి తక్కున గుర్తుకు వచ్చేది మాజీ చీఫ్ విప్, హనుమకొండ బి.ఆర్.ఎస్. అధ్యక్షుడు వినయ్ భాస్కరే. పదేళ్లుగా మే డే అయిన ఒకటో తేదీ నుంచి నెలాఖరు వరకు మే నెలను కార్మిక మాసంగా నిర్వహించేది బి.ఆర్.ఎస్. ఆ సంప్రదాయాన్నే వినయ్ భాస్కర్ ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో భాగంగానే కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలోని ప్రతాపరుద్ర ఆటో యూనియన్ నిర్వహించిన మేడే ఉత్సవాలకు వినయ్ భాస్కర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ 16 నెలల పాలనలో ఆటో కార్మికులకు మొండి చెయ్యి






చూపించిందన్నారు. ఏటా ఆటో డ్రైవర్లకు 12వేల రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి..అధికారంలోకి రాగానే దాన్ని తుంగలో తొక్కిందని మండి పడ్డారు. కాంగ్రెస్ పాలనలో జీవన స్థితిగతులు అధ్వాన్నంగా ఉండడం వల్లనే 50 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదనగా వ్యక్తం చేశారు. ఆటోకార్మికులకు న్యాయం జరిగే వరకు వారి తరపున కదం తొక్కుతామని భరోసా ఇచ్చారు. ఉపాధి హామీ కార్మికుల నుంచి మున్సిపల్



కార్మికులకు తక్షణమే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికుల పిల్లలు ఉన్నత చదువులు చదువుకుని సమాజంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కేంద్రంలో ఎన్డీయే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ కార్మిక వ్యతిరేక విధానాలనే అవలంభిస్తున్నాయని ఆరోపించారు.





బాల సముద్రంలోని బి.ఆర్.ఎస్. హనుమ కొండ జిల్లా కార్యాలయంలో కార్మిక సంఘాల నేతలతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు వినయ్ భాస్కర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి పాటు పడిన ఏకైక ప్రభుత్వం బి.ఆర్.ఎస్. ప్రభుత్వమే అన్నారు. ఒక్క కేసీయార్ మాత్రమే కార్మికుల వెతలను ఎప్పటికప్పుడు గమనించి వారికి మేలు చేసే విధానాలను తెచ్చారని గుర్తు చేశారు వినయ్ భాస్కర్. పదేళ్లుగా సంఘటిత ,అసంఘటిత రంగ కార్మికుల కోసం మే నెల అంతా కార్మిక మాసోత్సవాలను జరుపుకుంటున్నామని వివరించారు. కార్మిక మాసంలో కార్మిక చట్టాలపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడతామన్నారు.



కార్మిక సంఘాల నేతలతో రౌండ్ టేబుల్ మీటింగ్స్ పెట్టి వారి సమస్యలపై  ప్రభుత్వం మెడలు వంచేందుకు ఏమేమి పోరాటాలు చేయాలో ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. కరోనా సంక్షోభ సమయంలోనూ కార్మికుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీయార్  ఎంతో చేశారని వినయ్ భాస్కర్ కొనియాడారు.కేసీయార్  చొరవ కారణంగానే భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేశామన్నారు. కార్మికులకు బీమా సౌకర్యాన్ని అందించడంతో పాటు  వారి నైపుణ్యాలు పెంపొందించేందుకు శిక్షణా శిబిరాలు నిర్వహించామని వివరించారు. కో ఆపరేటివ్ సొసైటీల ప్రాముఖ్యత గురించి కార్మికులకు తెలియ


# కేసీయార్ హయాంలోనే
# కార్మికుల సంక్షేమం మెరిసింది



## కరోనా సంక్షోభంలోనూ కార్మికులను ఆదుకున్న ఏకైక సిఎం కేసీయారే

చెప్తామన్నారు. ఆ క్రమంలోనే వారు సహకార సంఘాలు ఏర్పాటు చేసుకునేందుకు దోహద పడతామన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలను 150కి పెంచి రోజు వారి వేతనాన్ని 350 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్ వాడి, ఆశావర్కర్లు, ఫీల్ అసిస్టెంట్ల వేతనాలు పెంచుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం







తక్షణమే అమలు చేయాలన్నారు. లేని పక్షంలో కార్మికుల తరపున ఉద్యమిస్తామని హెచ్చరించారు. బీడీ కార్మికుల కటాఫ్ తేదీని తొలగించి పింఛన్లు పెంచాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ శాఖలో అవుట్ సోర్సింగ్  కార్మికులకు 25 వేల రూపాయల వేతనం ఇవ్వాలని పట్టుబట్టారు.కేంద్ర ప్రభుత్వం తెచ్చిన



నాలుగు లేబర్  కోడ్లను  బేషరతుగా  రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా మే 20న తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవం తం చేయాలని పిలుపునిచ్చారు.





అనిల్ కుమార్ కుంట....
93933 44405